# వెదకబోయిన తీగ

ప్రియ వనజకు — గుంటూరు.

అంతా క్షేమమే. నేను ఎప్పుడూ నిన్ను గురించే ఆలోచిస్తుంటాను. ఎన్నో మస్తిష్క శాస్త్రాలు చదివాను, వ్యక్తుల మస్తిష్కం గూర్చి నాకు బాగా తెలుసు కాని ఈనాటికీ నీ మస్తిష్కం నాకేమీ బోధపడలేదు. రోజూ నీ విషయమే ఆలోచిస్తుంటాను ఎప్పుడూ నీ మనస్సుగురించే చర్చించుకుంటాను—కాని అంతా అగమ్యగోచరంగా ఉంది. ఎన్నిసార్లు ప్రశ్నించినా మీ నాన్న, అమ్మగార్ల పేర్లు తెలుపకపోవటం నాకు చాలా వింతగా గోచరిస్తుంది. ఎన్నాళ్ళీ దాగుడుమూతలు? తొందరగా మా అన్నగారికి చెబుదామన్నా నీ వివరాలు పూర్తిగా నాకు తెలియవాయె! ఇకనైనా బాగా ఆలోచించుకుని వివరాలు తెల్పుతావని విశ్వసిస్తున్నాను. ప్రత్యేకంగా ఈవిషయం కొరకే జాబు వ్రాస్తున్నాను. ఇంతే సంగతులు.

నీ
శేఖర్ ...

*   *   *

ప్రియ శేఖర్‌కు,— విజయవాడ,

నీ జాబు చేరింది అంతా క్షేమమే. ప్రస్తుతం నా పూర్తి వివరాలగూర్చి మీరంతగా ఆతురత పడవద్దు. నావిషయం నీకు పూర్తిగా తెలుసు. ఇక మా నాన్నగారి చిరునామా కొరకు నీవింత తొందర పడటం దేనికి? ప్రస్తుతం మీ అన్నగారికీవిషయం మరుగు పర్చటం మంచిది. మనమెంత గుట్టుగా పోతే అంత మనకే మేలు. అనవసరంగా ఈ విషయం కొరకు గాభరా పడకండి. మళ్లీ మనమెప్పుడు కలసికొంటామో, ఆ తీయని ఘడియల గూర్చి ఆలోచించండి-ఇంతేసంగతులు.

మీ
వనజాక్షి.

*   *   *

---

కనిపెట్టేశావ్" ఒక శ్రోత కూత.

"క్షమించండి శ్రమ యిచ్చినందుకు. నా ఉపన్యాసం అయిపోయింది. ఇక సెలవ్—"

నాకు బుర్ర పనిచెయ్యటం మానేసింది. నిజంగా దిక్కులు కనిపించడంలేదు. ఒక అట్లాసూ, మేగ్నటిక్ కంపాసూ ఉంటే బాగున్నేమో చేతిలో—యీ సాయంత్రం పన్నెండుగంటల వేళలో. ☆

ప్రియ వనజకు,— గుంటూరు.

వనజా...ఈ ఉత్తరం వ్రాసేటప్పుడు పూర్తిగా నీగురించి ఆలోచిస్తూ వ్రాస్తున్నాను. కాని ఎంత ఆలోచించినా కనబడేది ఒక్కటే మార్గం. అది "నిదానమే: ప్రధానం." కొంచెం నిదానిద్దా మనుకుంటాను కాని అది అంత తేలికగా అయ్యే పనిలా కనపడలా నాకు. దాదాపుగా మనం విడిపోయి రెండు వారాలు కావస్తుంది. రోజూ నీగురించే మధుర స్వప్నాలు... అబ్బా...వర్ణించాలంటే కాగితాలు చాలవు. అది కాకపోయినా ఈ ఉత్తరం ఎవరిచేతిలో పడుతుందోనని నీభయం. అంతభయం పనికి రాదు. పిరికిదానా! ధైర్యంగా వుండు. మనల్నెవరూ వేరు చేయలేరు. మనమిద్దరం ఒకరికొరకొకరం జన్మించామన్నమాట మరచి పోకు—ప్రళయం వచ్చినా, భూమి బద్దలయినా, ఆకాశం ఒరిగినా, మనల్ని వేరు చేయలేదు.

## "దత్తుశ్రీ"

ఈ పాడు లోకంలో చవటలు చేరి 'ప్రియుడు' అన్న పదానికి అర్థం చవట అని కోడైకూశారు. వాళ్లు ఒకొక్కళ్లుగా ఎదురైతే ఏం చేసేవాణ్ణో నీకే తెలుసు. అందరు ప్రియుల్లు మాటలతో మోసం చేస్తున్నట్లు నిన్నుగూడా మోసం చేస్తున్నా ననుకోకు. చేతలతో తప్పక ఈ కార్యం సాధించి లోకానికి మరో నమ్మకం తప్పక కల్గిస్తాను. ఇప్పటికే భారతం అయింది. ఇక ఉంటా. త్వరగా జవాబు వ్రాయి. ఇంతే సంగతులు.

నీ
శేఖరం

*   *   *

ప్రియ శేఖర్‌కు,— విజయవాడ.

ఇక్కడ పరిస్థితులు ప్రస్తుతం బాగానే వున్నాయి. మీరావుత్తరం ఏ శుభ ఘడియన వ్రాశారో గాని, మా యింటి ప్యూను నా అడ్రసుది నాకిచ్చాడు. కవరుచించి కాగితం తీసి రెండు లైన్లు చదివానో లేదో! ఎక్కణ్ణించి వచ్చిందో మా చెల్లి "ఏమేవ్ బావ వ్రాశాడా" అంటూ దీర్ఘంతీసి "అమ్మని పిలవనా" అంది. దాన్ని బతిమాలి ఊరుకో పెట్టేటప్పటికి తలప్రాణం తోక్కొచ్చింది. ఇంతకీ మీరు వ్రాసిన ఆ నీలం కాయితం చేసిందీ పనంతా. అదలా వుంచండి! మీరు మీ నిజాయితీ గురించి కోశారే జాన్లో చాలా ఘాటయిన మాటలు పడ్డాయి. నిజంగా అంత నిజాయితీపరులేమో చూస్తాగా? ప్రత్యేకంగా యింకేమి సంగతులు లేవు, ఇక వుంటా!


మీ
వనజాక్షి.

*   *   *

ఒంగోలు.

ప్రియమైన తమ్మునికి—,

నీ అన్న ప్రభాకరం వ్రాయున దేమనగా ఇక్కడ అంతా క్షేమమే, మీ వదినా పిల్లలూ అంతా బాగానే ఉన్నారు, రామం ఎప్పుడూ "బాబాయి ఎప్పుడొస్తాడే అమ్మా?" అని అడుగుతుంటాడు. నీ వక్కడ బాబాయి వాళ్లింటివద్ద ఉంటున్నట్లు వ్రాశావు. శెలవుల్లో గూడా అక్కడే ఎందుకు ఇక్కడకు రాక. వాళ్లసలే మంచి మనుషులు కారు, నీదా మాటపడే గుణం కాదాయె. ఎందుకు అనవసరపు తగాదాలు? వీలయినంత త్వరగా రావటానికి ప్రయత్నించు, అది అలా ఉంచి నేనీ మధ్య ఒక క్రొత్త వార్త విన్నాను. నీవు ఒక అమ్మాయిని ప్రేమించి ఉత్తరాలు జోరుగా వ్రాస్తున్నావట. మీ వ్యవహారం చాలా మట్టుకు ఒచ్చిందని విన్నాను. అదెంత నిజం? నిజమయితే పిచ్చి పిచ్చి వేషాలేయక ఇక నయినా ఆ అమ్మాయితో సంబంధం

# వెదకబోయిన తీగ

చూసుకో. ఇది నీకు వ్యంగ్యంగా వ్రాస్తున్న జాబులా పరిగణిస్తే ప్రమాదం! నీకు తగిన సంబంధం నిశ్చయించే వాళ్లం మేమున్నామన్న మాట మర్చిపోకు. ఇంతే సంగతులు, వెంటనే జాబు వ్రాయి.

నీ అన్న,
ప్రభాకరం.

* * *

గుంటూరు.

ప్రియమైన అన్నకు—,

నేనిక్కడ క్షేమంగానే ఉన్నాను. మీ క్షేమ సమాచారం బాగానే ఉందని విశ్వసిస్తున్నాను. ముఖ్యంగా వ్రాసే దేమంటే నాకు నచ్చిన పిల్లను నేనేనాడో నిర్ణయించుకున్నాను. కనుక మీరు నా పెళ్లి విషయం తొందర పడవద్దు. పిల్లను పెళ్లి చేసుకునేది నేను. ఆమె బాగోగులు నేనేనాడో పరీక్షించే నిర్ణయం చేశాను. ఇక కులం. ఈ కాలంలో కులం మాట నాకనవసరం. అయినా మీ తృప్తి కొరకు ఆ పిల్లది మన కులమే అని చెప్పగలను. నాకు ఆ సంబంధం కాక వేరే సంబంధం మీరు చేయలేరు.

నీ తమ్ముడు,
శేఖరం.

* * *

ఒంగోలు.

ప్రియమైన తమ్మునికి—,

అంతా క్షేమం. మేము నీకు క్రిందటి సంవత్సరమే వివాహం నిశ్చయించి ఉంచాము. కట్నాలూ, కానుకలు అప్పుడే మాట్లాడాం. వాళ్లు మనకు కొద్ది బంధువులు కూడా. ఈ విషయం నీతో చెపితే నీవు అప్పుడే ఎందుకన్నయ్యా అంటావని నాకు తెలుసు, నీవు దేశోద్ధారకుడవు కదూ! నీ ప్రజ్ఞ ఇక్కడే తెలుస్తుంది, నీ విప్పుడా సంబంధం కాదంటే ఎలా? ఇప్పటికే అమ్మాయి కెన్నో సంబంధాలువచ్చాయి కాని నీ వలన అవన్నీ వాళ్లు తిరగగొట్టాగు. ...ర్లలో నీవు కాదంటే మళ్లా ఆ పిల్ల పెళ్లి జన్మకు కాదని ఒక్కసారయినా ఆలోచించావా? నేనిక వాళ్లి నాన్న ముఖం



లా చూడను? అన్నీ మళ్ళా ఒకసారి బాగా లోచించుకో. నీవు ఎన్ని చెప్పినా ఈ సంబంధమే ఖాయం. ఇంతే సంగతులు, ఇక ఉంటా,

నీ అన్న,
ప్రభాకరం.

*　　*　　*

గుంటూరు.

ప్రియ వనజకు—,

వనజా – ఇక్కడి పరిస్థితులు విషమిస్తున్నాయి. మా అన్న పెళ్లి విషయం పదే పదే జాబు వ్రాస్తున్నాడు. ఆయనసలే, పట్టుదల మనిషి. అన్నంతా చేసితీరుతాడు. ఎక్కడో సంబంధం కూడా మాట్లాడానని వ్రాస్తున్నాడు. ఏ మాత్రం ఆలసించినా అమృతం విషమౌతుంది. త్వరగా మీ నాన్నగారి పేరు మొదలయినవి వ్రాసి పంపు. తరువాత నా బాధ నే పడతాను. నిన్ను మాత్రం విడువను. నేను మాటల ద్వారా, వ్రాత మూలకంగా చేసిన ప్రతిజ్ఞ అక్షరాలా నిర్వహిస్తాను. అన్ని విషయాలు పూర్తిగా ఆలోచించి త్వరగా మీ నాన్నగారి అడ్రసు పంపు-ఇక ఉంటా.

నీ,
శేఖరం.

*　　*　　*

విజయవాడ.

శేఖర్ కు—,

నీ జాబు చేరింది విషయాలు ఆమూలాగ్రంగా గ్రహించాను, నీవింత పిరికి వాడివని కలలోనయినా తలంచలేదు. ఈనాడు నీ పరిస్థితి పూర్తిగా అవగాహనం చేసుకున్నాను. మీ అన్నకు ఖచ్చితంగా జాబు వ్రాయలేకపోయావా? మీ అన్న ఇంకా కొంచెం తొందర పెడితే ఆ సంబంధానికి ఒప్పుకుంటావన్న మాట. ఇన్నాళ్లకు నీ బలహీనత పూర్తిగా అర్థమయింది. మా బాబాయిగారమ్మాయి నీ పెళ్లి ఈ శెలవుల్లోనే నని జాబు వ్రాసింది. ముఖ్యంగా వ్రాసేదేమిటంటే ఆ అమ్మాయితో సుఖంగా కాపరం చెయ్యి. ఇక నాకు ఉత్తరాలు వ్రాయబోకు నా పూర్వపు అడ్రసుకు వ్రాసినా ఫలితం శూన్యం. నీమోసం పూర్తిగా అర్థమయింది ఇక శెలవు!...

ఇట్లు
వనజాక్షి.

*　　*　　*

ఒంగోలు,

ప్రియమైన తమ్మునికి,

అంతా క్షేమం. ప్రస్తుతం నీపని మీదే ఉన్నాము, పెండ్లి పనులన్నీ పూర్తి అయ్యాయి. పందిళ్ళు ఇప్పుడే వేస్తున్నారు. నేను ఓ పదిహేనురోజులు శెలవు పెట్టాను. నీ ఇష్టప్రకారమే చేద్దామనుకున్నాను; గాని అవతలవాళ్లకు మనకూ బీరకాయపీచు బంధుత్వం ఉందట. ఈ సంబంధం తెగతెంపులు చేసుకుంటే, దానివలన మనకు చాలా బంధుత్వాలు దూరమౌతాయి. ముఖ్యవిషయం పిల్లరంగు పసిడిరంగు; రూపురేఖా విలాసాల్లో ఊర్వశి, విద్యలో సరస్వతి, గుణంలో సావిత్రి-ఈజన్మకి ఇవి చాలు, నేను అన్నీ ఆలోచించాను. నాకు తెలుసు. నీవు తప్పక ఆసంబంధం మానుకుంటావని, ఈ జాబు 'టెలిగ్రాం'గా భావించి చదివినవెంటనే బయల్దేరు. బాబాయివాళ్ళు కూడా నీ తోపాటే బయల్దేరుతారు. ఇక్కడ నీతో చాలా పనులున్నాయి. వెంటనే బయల్దేరు.

నీ అన్న
ప్రభాకరం.

*　　*　　*

ప్రియమైన అన్నగారికి,　　　గుంటూరు

వెంటనే బయల్దేరుతున్నాను. ఆ సంబంధం నాకు వద్దు. అక్కడ పరిస్థితుల విషయం మాట్లాడతాను. ఇంతే సంగతులు,

నీ తమ్ముడు,
శేఖరం.

*　　*　　*

ప్రియమైన శేఖర్ బావకు,

నీవు ఇంత మోసగాడివని తలంచలేదు... ముఖ్య విషయం నాకు పెండ్లి నిశ్చయమై దాదాపుగా సంవత్సరం అయింది. వరుడి పేరు వెలగా శేఖరం. వారి అన్నగారి పేరు వెలగా ప్రభాకరం వారిది ఒంగోలు.

ఒకరోజు నీవు, నేను రైల్లో కలిసికొన్నాము. అప్పటికి దాదాపుగా నా సంబంధ నిశ్చయమై ఒకవారంరోజులు గడిచాయి. అప్పుడే నీ పూర్తి వివరాలు సేకరించి నీవే కాబోయే వరుడవని నిశ్చయించుకున్నాను. అందుకే ఆవేళ మనం చాలా చనువుగా ప్రవర్తించాం. ఇక నేను ప్రస్తుతం వధువును. ఇప్పుడు నీకు ఉత్తరం ఇచ్చిందే మా చెల్లి కమలం. ఇక గాని అదినీ చెవులు సులపదు. నాకు ఒక వ్యక్తిని ఆటలు పట్టించటమంటే సరదా. అందుకే ఇన్నాళ్లుగా నీతో ప్రేయసిగా నటించాను, ఇప్పటికయినా అర్థమయిందా, ఇంకా వ్రాయాలా? సరే చెపుతా విను. నా పేరు వనజాక్షి. ఇక మీ కాబోయే మామగారి పేరు, అంటే మా నాన్న అన్నమాట, రమణయ్య. మా అమ్మ పేరు శ్యామలాదేవి, కథ అర్థమయిందిగా. ఇక ఆతురత మాను—ఉంటా—

మీ
కాబోయే అర్థాంగి
వనజాక్షి.

*　　*　　*

"హారి వనజాక్షి,,వనజ,,ఇంకా రెండు పేర్లు పెట్టుకోకపోయావా...ఎలా నయితే నేం నా ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నాను వైదకబోయిన తీగే కాలికి చుట్టుకుంది" అనుకున్నాడు శేఖరం. ★




Zam-Buk
జామ్-బక్
కండరముల బాధలను
మరియు నొప్పులను
త్వరలో నివారించును

మూలికా సంబంధ అయింట్ మెంట్ అయినట్టి జామ్-బక్ ను మీ కండలలోనికి అనుకున్నట్లు రుద్దుడు. ఇందలి అమోఘ ఔషధ తైలములు, అన్ని బాధలను, నొప్పులను మరియు చర్మ క్షిరుసును నిర్మూలించివేయుట వల్ల మీరు బాధా విముక్తిని పొందెదరు. అద్భుతమైన తైలములతో గూడినట్టి జామ్-బక్ శీఘ్రముగా చొచ్చుకొనిపోవు చర్యనుగలిగి యున్నది. ఇది మీ కండరములను కోమలంగాను బలిష్టమైనవిగాను వుంచును.



చర్మమునకు జామ్-బక్ ప్రపంచంలోకల్లా అత్యుత్తమ అయింట్ మెంట్

అంత ప్రొవ్వు కీవిలో కంపరేటరి గ్యారంటీ చేయబడినది అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజెంట్లు: దాదా & కో.
86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-3



కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింత అనవసరం
వెల (సాదా) రు 3/-
(స్పెషల్) రు 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం
Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Paulиappan st. Seven wells
Madras - 1.



RATNAM'S 'N' OIL
సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.
ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.
డాక్టర్. రత్నం సన్స్,
మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2.